క్లుప్తంగా

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు



తొర్రూరు రూరల్: ఆయిల్‌పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఆయిల్‌ఫెడ్ జిల్లా ఇన్‌చార్జ్ సీహెచ్.రాములు తెలిపారు. బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామంలోని రైతు రావుల రాఘవేందర్‌రెడ్డి తోటలో ఆయిల్‌పాం సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కోఆర్డినేటర్ రంజిత్, రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'గృహజ్యోతి'

నెహ్రూసెంటర్: తెల్లరేషన్ కార్డు ఉండి, అర్హులైన వారందరికీ మార్చి 1వ తేదీ నుంచి గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు జీరో బిల్ అందజేస్తామని విద్యుత్ శాఖ జిల్లా ఎస్‌ఈ జె.నరేష్ బుధవారం తెలిపారు. గృహజ్యోతి పథకం పొందడానికి అర్హులైన వారు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోలేకపోతే పరిధిలోని ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాల్లో విద్యుత్ కనెక్షన్ నంబర్, రేషన్ కార్డు నంబర్, ఆధార్ కార్డుతో కలిపి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ఫైల్ పెండింగ్‌లో ఉంటే దరఖాస్తు పరిశీలన అయ్యేంత వరకు విద్యుత్ సిబ్బంది బిల్ వసూలుపై చర్య తీసుకోరని వెల్లడించారు.

బీఎస్పీ గెలుపునకు కృషి చేయాలి



మరిపెడ రూరల్: వచ్చే మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ గెలుపు కోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ తేజావత్ అభినాయక్ అన్నారు. బుధవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో పార్టీ మండల సమీక్షా సమావేశం మండల అధ్యక్షుడు జినక కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా తేజావత్ అభినాయక్ పాల్గొని మాట్లాడారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ ఐనాల పరశురాములు, మండల అధ్యక్షుడు గుగులోత్ బాసునాయక్, మండల కార్యదర్శి గుగులోత్ నితిన్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రశంస పత్రం అందజేత

మహబూబాబాద్ అర్బన్: హనుమకొండ పింగిళి కళాశాలలో రాష్ట్రస్థాయి సైన్స్ దినోత్సవం సందర్భంగా నేషనల్ గ్రీన్‌కోర్ కోఆర్డినేటర్ విజ్ఞానశాస్త్ర పర్యావరణ విద్యా పరిశోధకులు డాక్టర్ గురునాథంకు శిక్షణ రిసెర్చ్ సెంటర్ నిర్వాహకుడు వాణిప్రసాద్, కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రశంసపత్రం అందజేశారు.

పట్టపగలే దొంగతనం

నర్సింహులపేట: మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో బుధవారం పట్టపగలు గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. వివరాలు.. కొమ్ములవంచ గ్రామంలోని కొత్తపల్లి సైదులు కుటుంబ సభ్యులు పెళ్లి నిమిత్తం నర్సింహులపేటకు వెళ్లారు. ఇంట్లో ఎవరు లేకపోవడంతో అదునుగా చూసిన దొంగలు ఇంటి తాళం పగలగొట్టి, ఇంట్లో చొరబడి బీరువాలో ఉన్న రూ.1,63,000 నగదును చోరీ చేశారు. కుటుంబ సభ్యులు సాయంత్రం ఇంటికి వచ్చేసరికి తాళం పగులగొట్టి చోరీకి పాల్పడిన సంగతి తెలియడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే సీఐ సంజీవ్, ఎస్సై సతీష్ సంఘటన స్థలం చేరుకొని వివరాలను సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రపంచ టైలర్స్ డే వేడుకలు



కేసముద్రం/గార్ల: టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సురేందర్, భిక్షపతి, వీరస్వామి, సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

మహబూబాబాద్: ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ వరంగల్ డివిజన్ పర్యవేక్షకులు ఎస్‌వీయల్ఎన్ రావు కోరారు. స్థానిక ప్రధాన తపాలా శాఖ కార్యాలయంలో బుధవారం పథకానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి, సహజ వనరులను కాపాడుకోవడానికి కేంద్రం ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించడంపై దృష్టి సారించిందన్నారు. కార్యక్రమంలో పోస్ట్‌మాస్టర్ రాంచందర్, సిబ్బంది సుధాకర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

సైన్స్‌తోనే మానవ మనుగడ

మహబూబాబాద్ అర్బన్: మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ రమాదేవి



దోర్నకల్: సెయింట్ పాల్స్ పాఠశాలలో సైన్స్ డే వేడుకలు..



కురవి: సీరోలు మండలం కాంపల్లిలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మహబూబాబాద్: గీతాంజలి హైస్కూల్‌లో..





తొర్రూరు రూరల్: హరిపిరాల ఉన్నత పాఠశాలలో..

జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాలు ఎగ్జిబిట్లు ప్రదర్శించారు. ముందుగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రమాదేవి మాట్లాడుతూ.. సీవీ రామన్ ఎఫెక్ట్ కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. సైన్స్‌తోనే మనుగడ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ రూరల్: కంబాలపల్లి జెడ్పీ హైస్కూల్‌లో బహుమతుల పంపిణీ..



కేసముద్రంవిలేజ్‌లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో ఎగ్జిబిట్లు ప్రదర్శిస్తున్న విద్యార్థులు



కురవి: ప్రయోగాలను పరిశీలిస్తున్న జిల్లా సైన్స్ అధికారి అప్పారావు



పెద్దవంగరలో..



మరిపెడ: చిల్లంచర్ల హైస్కూల్‌లో..



దంతాలపల్లి: ఉన్నత పాఠశాలలో..



గూడూరు హైస్కూల్‌లో..



బయ్యారంలో..



చిన్నారుల సైన్స్ ప్రదర్శన

మరో ఐదేళ్లు మోదీనే ప్రధాని

మరిపెడ రూరల్/గార్ల/దోర్నకల్/కేసముద్రం: వచ్చే పార్లమెంట్ ఎన్నికల తర్వాత మరో ఐదేళ్లు నరేంద్ర మోదీనే ప్రధాని అని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు. బీజేపీ విజయ సంకల్ప యాత్రలో భాగంగా మండల కేంద్రంలో పట్టణ అధ్యక్షుడు భూక్య లింగం అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అనేక ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేసి చూపిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో బీజేపీ 400 పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకొని మోదీ అధికారం చేపడతారన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి విజయరామారావు, జిల్లా అధ్యక్షుడు యల



నినాదాలు చేస్తున్న బీజేపీ నేతలు

మంచిలి వెంకటేశ్వరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజవర్ధన్‌రెడ్డి, చాడ శ్రీనివాస్‌రెడ్డి, బీరప్ప, సీతయ్య, కొమురయ్య, రాంబాబు, ధర్మారావు వెంకన్న, జెడ్పీటీసీ సభ్యురాలు సంగీత పాల్గొన్నారు.

ఘనంగా తిరుగువారం



గూడూరు: చింతగట్టు గద్దెల వద్ద..



కొత్తగూడ: ఓటాయి గ్రామంలో ..

గూడూరు: మండలంలోని దామరవంచ, జగన్నాయకులగూడెం గ్రామాల నడుమ మానుకోట వైపు ఎన్‌హెచ్ పక్కన గల చింతలగట్టు వట్టివాగు, ఏపూరు సమీప పాకాలవాగు ఒడ్డున గల గబ్బిలాల మడుగు సమ్మక్క–సారలమ్మ గద్దెల వద్ద బుధవారం జాతర కమిటీ నిర్వాహకులు, పూజారులు తిరుగువారం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పెనక నాగయ్య, అర్రెం వీరస్వామి ప్రధాన పూజారి దారం సిద్దు పాల్గొన్నారు.

కొత్తగూడ: మండలంలోని ఓటాయి గ్రామంలో పుట్టల మేడారం తిరుగువారం జాతర బుధవారం ఘనంగా ప్రారంభమైంది. భారీగా తరలి వచ్చిన భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఉపాధి పనుల్లో అవకతవకలు

కేసముద్రం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ పథకం 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈమేరకు మొక్కల సంరక్షణలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించారని ప్రజలు ప్రజావేదిక దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా సబ్‌స్టేషన్‌తండాతోపాటు, పలు గ్రామాల్లో చేసిన ఉపాధి పనులకు, రావాల్సిన కూలీ డబ్బులు నెలలు గడుస్తున్నా రాలేదంటూ పలువురు కూలీలు ఆరోపించారు. మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహించడంపై స్పందించిన అడిషనల్ డీఆర్‌డీఓ శాంతకుమారి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా పనుల వద్ద కొలతల్లో తేడాలు వచ్చిన విషయంపై, పలువురు టీఏలకు



సమస్యను వివరిస్తున్న రైతు యాకూబ్‌రెడ్డి

జరిమానా విధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, జిల్లా అంబుట్స్‌మెన్ ఆదామ్, డీవీఓ యాకుబ్, ఎంపీడీఓ వివేక్‌రామ్, పీఆర్ఏఈ మానస, ఏపీఓ ప్రదీప్ పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ముగ్గురి అరెస్ట్

మహబూబాబాద్ రూరల్: రెండు చోరీ ఘటనల్లో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ అన్నారు. కేసు వివరాలను బుధవారం సీఐ వెల్లడించారు. మహబూబాబాద్ పట్టణంలోని బీటీఆర్ నగర్ కాలనీకి చెందిన గోగుల సత్తెమ్మ ఇంట్లో చోరీ జరిగి ఒక లక్ష నగదు, నాలుగు వేల విలువగల వెండి ఆభరణాలు ఈనెల 22వ తేదీన అపహరణకు గురి కాగా బాధితురాలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గాంధీపురం గ్రామానికి చెందిన గుగులోత్ శంకర్, గుగులోత్ యాకరూబ్, మాయసరపు పుష్పలతకు సంబంధించిన నలభై ఐదు వేల విలువగల వ్యవసాయ బావుల మూడు విద్యుత్ మోటార్లు ఈనెల 24వ తేదీన అపహరణకు గురికాగా బాధితులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. రెండు చోరీ ఘటనలకు బాధ్యులైన పట్టణంలోని బీటీఆర్ నగర్ కాలనీకి చెందిన ఆలకుంట్ల గోపికృష్ణ, భూక్య చందర్, అంగడి శ్రీనివాస్‌ను అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై శివ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'పల్స్‌పోలియో'ను విజయవంతం చేయాలి

గూడూరు: మార్చి 3నుంచి 5వ తేదీ వరకు మండలంలో జరిగే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యులు యమున, రాంబాబు అన్నారు. మండలంలోని అయోధ్యపురం పీహెచ్‌సీలో బుధవారం మండలస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులతో పల్స్‌పోలియోపై సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ వీరస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

తునికాకు యూనిట్లకు టెండర్లు నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్: తునికాకు యూనిట్లకు టెండర్లు వెంటనే నిర్వహించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం భారత రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకటనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి బాబన్న, లింగన్న పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్: దోపిడీ, పీడన, అణచివేతలకు గురవుతున్న ప్రజల్ని వర్గపోరాటాల్లో సమీకృతం చేసే కృషిలో భాగంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జాతీయ మహాసభలు నిర్వహిస్తోందని పార్టీ కేసముద్రం సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి పైండ్ల యాకయ్య అన్నారు. మండలంలోని కంబాలపల్లి గ్రామంలో జాతీయ ఐక్యత మహాసభల వాల్‌పోస్టర్లను బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వెంకన్న, ఆలకుంట్ల కొమరయ్య, సైదులు, సురేష్ పాల్గొన్నారు.

వేయింగ్ మిషన్ల పంపిణీ

దోర్నకల్: అంగన్‌వాడీ కార్యకర్తలు సక్రమంగా పని చేయాలని ఐసీడీఎస్ డోర్నకల్ ప్రాజెక్ట్ సీడీపీఓ ఎల్లమ్మ కోరారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రాలకు ఇన్‌ఫాంటో మీటర్లు, వేయింగ్ మిషన్లను పంపిణీ చేశారు.

క్షమాపణ చెప్పాలి

మహబూబాబాద్ రూరల్: మంత్రి పొన్నం ప్రభాకర్‌పై చేసిన వ్యాఖ్యలకు ఎంపీ బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని టీపీసీసీ ఓబీసీ విభాగం రాష్ట్ర సంయుక్త కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు బుధవారం తెలిపాడు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం



దోర్నకల్: పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు



గార్ల: విద్యార్థులను తనిఖీ చేస్తున్న ఇన్విజిలేటర్లు



గూడూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద పోలీసుల పహారా



నెల్లికుదురు: విద్యార్థులను తనిఖీ చేస్తున్న అధ్యాపకులు

జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ఫస్టియర్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి హాల్‌లోకి పంపించారు. సిబ్బంది సెల్‌ఫోన్లను కేంద్రం లోకి అనుమతించలేదు. పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసి వేయించారు. - సాక్షి నెట్‌వర్క్

సంక్షిప్త సమాచారం

సమగ్రంగా అమలు చేయాలి

దోర్నకల్: ఉపాధి హామీ చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పనపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండలంలోని గొల్లచర్ల గ్రామంలో బుధవారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు.

కలప అక్రమ రవాణాను అరికట్టాలి

దంతాలపల్లి: జిల్లాలో కలప అక్రమ రవాణాను అరికట్టి, వాతావరణం కాలుష్యం కాకుండా చూడాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న ఆధ్వర్యంలో బుధవారం జిల్లా అటవీ శాఖ అధికారి విశాల్‌కు వినతిపత్రం అందజేశారు.

తల్లిదండ్రులకు పాదాభివందనం

దంతాలపల్లి: పెద్దలపై గౌరవం చిన్నతనం నుంచే అలవర్చుకోవాలని వందేమాతర ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీంద్ర అన్నారు. మండల కేంద్రంలో అక్షర ఉన్నత పాఠశాలలో బుధవారం నానమ్మ, తాతయ్య, తల్లిదండ్రులకు పాదాభివందన కార్యక్రమం నిర్వహించారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలి

గార్ల: గార్ల రైల్వేస్టేషన్‌లో శాతవాహన, ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపుదల చేయాలని కోరుతూ బుధవారం సీతంపేట గ్రామంలో ఎంపీ మాలోత్ కవితకు గార్ల మండల నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, బుడిగ మురళీ, రాధాకృష్ణ, ఈశ్వర్‌లింగం ఉన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

నెహ్రూసెంటర్: ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులను నడపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు ఆర్టీసీ డిపో సూపరింటెండెంట్ శ్యాంసుందర్‌కు బుధవారం వినతిపత్రాన్ని అందజేశాడు.

భూముల పరిశీలన

దోర్నకల్: పట్టణంలో వక్ఫ్ బోర్డుకు చెందిన భూములు ఆక్రమణకు గురైందంటూ ఎస్‌కె.మహ్మద్‌పాషా కలెక్టర్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ సయ్యద్ జమానుద్దీన్, రెవెన్యూ సర్వేయర్లు వెంకన్న, శివయ్యతో కలిసి సంబంధిత భూములను బుధవారం పరిశీలించారు.

ప్రశ్నించే గొంతుకను బలపర్చాలి

మహబూబాబాద్: రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రశ్నించే గొంతుకను బలపర్చాలని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మాజీ సభ్యుడు బక్క జడ్సన్ పట్టభద్రులను కోరారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో పట్టభద్రులను, ఉద్యోగులను జడ్సన్ కలిపి రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని తనను బలపర్చాలని కోరారు.

విగ్రహం ఆవిష్కరణ

కేసముద్రం: ఇనుగుర్తి మండలంలోని చీన్యాతండా జీపీకి చెందిన తండాపెద్ద జాటోత్ చీన్యానాయక్ ఏడాది క్రితం మృతిచెందాడు. కుమారులు దేశ్యానాయక్, రావోజీనాయక్, రాంజీనాయక్, హరిచంద్‌నాయక్ కలిసి తండాక్రాస్ రోడ్డు వద్ద తండ్రి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, గాయత్రీ గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, మర్రి రంగారావు, ధీకొండ వెంకన్న పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలుపై సంబురాలు



మహబూబాబాద్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రెండు సంక్షేమ పథకాల అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకుడు శంతన్ రామరాజు ఆధ్వర్యంలో స్థానిక బీసీ కాలనీలో మంగళవారం రాత్రి సంబురాలు నిర్వహించారు.

పాలాభిషేకం

గార్ల: గృహలక్ష్మి, గృహజ్యోతి పథకాల అమలుకు కృతజ్ఞతలు తెలుపుతూ సోనియాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు బుధవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకుడు గుండా వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దుర్గాప్రసాద్, జెడ్పీటీసీ సభ్యురాలు ఝాన్సీలక్ష్మి పాల్గొన్నారు.

వరిగడ్డి దగ్ధం

డోర్నకల్: మండలంలోని తహసీల్దార్ బంజర గ్రామపంచాయతీ పరిధిలోని సీతారామపురంలో బుధవారం ప్రమాదవశాత్తు వరి గడ్డి దగ్ధమైంది. సీతారామపురంలోని రైతు తిరుమలరావుకు చెందిన ఐదు ఎకరాల వరిగడ్డిని నిల్వచేయగా సమీపంలోని విద్యుత్ తీగల నుంచి నిప్పులు పడి 350 కట్టల వరిగడ్డి దగ్ధమై రూ.50వేల నష్టం వాటిల్లింది.


వరి పంట పరిశీలన

మహబూబాబాద్ రూరల్: నకిలీ వరి విత్తనాలపై చర్య తీసుకోవాలని కోరుతూ జిల్లా కేంద్రం శివారు బాబునాయక్ తండాకు చెందిన రైతులు రాస్తారోకో చేసిన విషయం అందరికి తెలిసిందే. ఈమేరకు బుధవారం వరంగల్ ఆర్ఏఆర్ఎస్ వరి ప్లాంట్ బ్రీడర్ శాస్త్రవేత్త బి.సతీష్ చంద్ర, మల్యాల కేవీకే సమన్వయకర్త డాక్టర్ ఎస్.మాలతి, ఏడీఏ ఎం.లక్ష్మీనారాయణ, ఏఓ తిరుపతిరెడ్డి వరి పంటలను సందర్శించి పరిశీలించారు.

తొర్రూరు సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాసానికి తీర్మానం

పాలకుర్తి టౌన్: తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డిపై అవిశ్వాసానికి తీర్మానం చేస్తూ పది మంది డైరెక్టర్లు సంతకాలు చేసి బుధవారం డీసీఓకు తీర్మాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ.. కొనుగోలు చేసిన ధాన్యం కమీషన్లు, ఎరువుల అమ్మకాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. అవిశ్వాసం తీర్మానంతో చైర్మన్‌కు నోటీసులు జారీ చేయాలని డీసీఓను డైరెక్టర్లు కోరారు.

వ్యవసాయ మార్కెట్‌లో బొబ్బెర్ల చోరీ



మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో బొబ్బెర్లు చోరీ జరుగగా సదరు రైతు ఆ సంఘటనను గుర్తించి కూలీలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశాడు. ఈ సంఘటన మహబూబాబాద్ వ్యవసాయం మార్కెట్‌లో బుధవారం చోటుచేసుకుంది. గూడూరు మండలం సురేష్ నగర్ తండాకు చెందిన రైతు బాధావత్ వీరన్న పదకొండు బస్తాల బొబ్బెర్లను విక్రయించేందుకు వ్యవసాయ మార్కెట్‌కు తీసుకువచ్చాడు. కూలీలు ఒక బస్తా బొబ్బెర్లను మాయం చేశారు. వీరన్న వెంటనే మార్కెట్ కార్యాలయానికి వెళ్లి అక్కడ ఉన్న సీసీ కెమెరా రికార్డులను పరిశీలించాడు. రైతు ఫిర్యాదు మేరకు సూపర్ వైజర్ రమేష్ కూలీల నాయకుడిని పిలిచి మాట్లాడి మరోసారి ఇలాంటి ఘటనలు జరుగకుండా ఉండాలని హెచ్చరించాడు.